


సదుపాయాల కల్పనకు ఎల్లవేళలా కృషి


సమావేశంలో మాట్లాడుతున్న కొలన్ హన్మంత్‌రెడ్డి


సమావేశంలో పాల్గొన్న ప్రజలు

నిజాంపేట్: ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు సమావేశమై కొలన్ హన్మంత్‌రెడ్డిని క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతి కాలనీకి మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్ వంటి పనులను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేశామని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంసీ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్‌రెడ్డి, 1వ డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మారావు, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాషిని బుగ్గారెడ్డి, గంజి కోటేశ్వరరావు, నరసింహులు, రాఘవేంద్ర రెడ్డి, కృష్ణ చైతన్య కోటగిరి, గంజి ప్రభాకర్, హరిబాబు తోట, వంశిరెడ్డి, శ్రీధర్, మంతటి ప్రకాష్, విజయ్‌సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు దీపావళి శోభ


షాపూర్‌నగర్ మార్కెట్ రోడ్డులో పూలు, గుమ్మడి కాయలు

సుభాష్‌నగర్: సోమవారం దీపావళి పండుగను పురస్కరించుకొని షాపూర్ నగర్ మార్కెట్ కిటకిటలాడింది. పండుగకు సంబంధించిన పూలు, ఆకులు, ప్రతిమలు, గుమ్మడికాయలను ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తీసుకోవచ్చి విక్రయించారు. ఇక ప్రధాన రోడ్డులోఎక్కడ చూసినా బాణసంచా దుకాణాలు వెలిశాయి. ప్రత్యేక ఆఫర్లతో స్వీట్ల దుకాణాలు ఆకర్షిస్తున్నాయి.

భవన నిర్మాణ పనుల పరిశీలన


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకులు

కుత్బుల్లాపూర్: ఉత్సవాలు, సామాజిక కార్యక్రమాలకు కేంద్రంగా కురుమ సంఘం భవనాన్ని తీర్చిదిద్దుతామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ బీరప్పనగర్‌లోని కామరాతి బీరప్పస్వామి దేవాలయం ప్రాంగణంలో తన సొంత ఖర్చులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ఎన్ని నిధులైనా వెచ్చించి పూర్తి చేస్తామన్నారు. అంతకు ముందు కామరాతి బీరప్ప దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో కురుమ సంఘం చైర్మన్ నార్లకంటి నాగేష్, ప్రెసిడెంట్ చంద్రయ్య నార్లకంటి, ప్రధాన కార్యదర్శి చెవ్వ మహేందర్, కోశాధికారి నార్లకంటి విష్ణు, పెద్దకుర్మ గొరిగె యాదయ్య, షెల్లోజి గొరిగె సత్తయ్య, నార్లకంటి పెంటయ్య, ఉలిపి మల్లేష్, నార్లకంటి దుర్గయ్య, ఉలిపి సత్తయ్య, నార్లకంటి నరసింహ, దుర్గయ్య, నార్లకంటి బాలయ్య, నల్ల ప్రసాద్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ల బదిలీలు


టి.వాణిరెడ్డి

నిజాంపేట్ : బదిలీల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకర్గంలో తహసీల్దార్ల బదిలీలు జరిగాయి. ఆదివారం బాచుపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న పూల్‌సింగ్ బదిలీపై వెళ్లారు. ఉప్పల్‌లో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న టి.వాణిరెడ్డి బదిలీపై బాచుపల్లికి వచ్చారు. కుత్బుల్లాపూర్ తహసీల్దార్ సుజాత కీసరకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కీసర తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అశోక్‌ను నియమించారు. గండిమైసమ్మ దుండిగల్ తహసీల్దార్‌గా ఎస్.ఏ. మతీన్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న రాజేశ్వర్ రెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు.



రోడ్లపైనే పార్కింగ్ !


గాంధీనగర్ రోడ్డుపై ఐలా కార్యాలయం ఎదురుగా..


గిరినగర్ నాలా కల్వర్ట్ ప్రాంతంలో..

రంగారెడ్డినగర్: ప్రధాన రహదారిపై పార్కింగ్‌లతో రాకపోకలకు ఆటంకంగా మారుతోంది. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్– ఐడీపీఎల్ రోడ్డులో ఐలా కార్యాలయం ఎదురుగా ఉన్న ఓ వైన్స్ దుకాణం ముందు సుమారు నలభై వరకు ద్విచక్ర వాహనాలను రోడ్డు వెంబడి నిలుపుతున్నారు. అదే విధంగా గిరినగర్ నాలా కల్వర్ట్ సమీపంలో వాహనాలను నిలుపుతుండటంతో రోడ్డు కుచించుకుపోతోంది. జగద్గిరిగుట్ట నుంచి బాలానగర్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులతో పాటు గాంధీనగర్ పారిశ్రామికవాడకు రాకపోకలు సాగించే కార్మికులు, లోడింగ్ వాహనాలతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లపై నిలుపుతున్న వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారిలో ట్రాఫిక్ వేళల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.









ప్రజా సమస్యలు పరిష్కరించాలి



కుత్బుల్లాపూర్: ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ పరిధి బీరప్పనగర్ కాలనీలో నెలకొన్న రోడ్డు, డ్రైనేజీ సమస్యలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో రోడ్డు ధ్వంసం కావడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా మారిందన్నారు. డ్రైనేజీ నీరు రోడ్లపై తరచూ చేరడంతో తీవ్ర దుర్గంధం వస్తుందన్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంతోష్, కృష్ణారెడ్డి, ప్రతాప్, వెంకటేష్, కోటేశ్వరరావు, సాహు, బాల్‌రెడ్డి, మంగయ్య, ఎస్.ఎన్. రాజు, మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 2న సదర్ సమ్మేళనం

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్టలో నవంబర్ 2న జరిగే 16వ సదర్ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు కుత్బుల్లాపూర్ సదరు కమిటీ చైర్మన్ జేకే శేఖర్ యాదవ్ అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట కొండపై ఉన్న మల్లన్న ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ఈ సదరు సమ్మేళనంలో యాదవ సంఘం సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ అంజలి యాదవ్, అధ్యక్షుడు జగదీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాహు యాదవ్, శేఖర్ యాదవ్, కుమార్ యాదవ్, రాజు యాదవ్, నాగరాజ్ , శ్రీకాంత్, ఆంజనేయులు, నరసింహ, శేఖర్, బాలు, శ్రీకాంత్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.





ఉచిత వైద్య శిబిరం అభినందనీయం



నిజాంపేట్: ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని మాజీ కార్పొరేటర్ రవి కిరణ్ అన్నారు. ఆదివారం కేటీఆర్ కాలనీ పార్క్‌లో ప్రీతి కిడ్నీ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత కిడ్నీ ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రూప, డాక్టర్ రంగప్ప, ప్రీతి కిడ్నీ హాస్పిటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

దర్గాలో కార్పొరేటర్ ప్రార్థనలు



జగద్గిరిగుట్ట: మతసామరస్యాలకు ప్రతీకగా వేడుకలను నిర్వహించుకోవాలని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ అన్నారు. డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ మార్గ్ లో గ్యార్వీ ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కొలుకుల జైహింద్, పాషా, ముంతాజ్ మహ్మద్, ఆజాం, మౌలాన, సులేమాన్, ఖదీర్, నర్సింగ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆర్థిక భరోసా


ఎల్ఓసీ అందజేస్తున్న కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన కొనసాగిస్తోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో రూ.1.50 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్‌ఫండ్‌తో పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కలుగుతుందన్నారు. అర్హులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, రమణ, పాటిల్, సతీష్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.



